క్లుప్తంగా

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు, అధ్యాపకులు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో దివంగత మంత్రి, ప్రభుత్వ(పూర్వ ఆదర్శ) కళాశాల వ్యవస్థాపకుడు కేవీ నారాయణరెడ్డి విగ్రహ ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ చేశారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ రామస్వామి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే గొప్ప లక్ష్యంతో కేవీఎన్ 1965లో ఆదర్శ కళాశాల ఏర్పాటు చేశారని, ఆయన గుర్తుగా విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే విద్యాసంత్సరానికి సంబంధించి డిగ్రీ అడ్మిషన్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేశ్, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు డా. పూల్లురి సంపత్‌రావు, న్యాయవాది సదయ్య, హలం హుస్సేన్, ఎండి అన్వర్, రాజేంద్రం, అధ్యపకులు ఓదేలుకుమార్, గణేష్, మాధవి, కిరణ్‌కుమార్, రాజ్‌కుమార్, రవి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, రవిప్రకాశ్, సాయికుమార్, అరుణ్‌రాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

టీచర్ల అభినందన



ఆదిలక్ష్మిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజును బహుమతులు అందించనున్న టీచర్ ఆదిలక్ష్మిని సహచర ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. ఉపాధ్యాయులు రూ.25వేలు, దాతలసాయం రూ.75వేలతో పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు హెచ్ఎం నీరజ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీనివాస్‌రావుదేశ్‌ముఖ్, బాబు, శారద, భాగ్యలక్ష్మి, లక్ష్మీ, సునీత, సరిత, సుమలత పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

చిగురుమామిడి: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సైబర్ నేరాలపై యువత, ప్రయాణికులకు ఎస్సై బి. రాజేశ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం సమయంలో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేని పక్షంలో తలకు బలమైన గాయాలై కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు రోడ్ భద్రతా నియమాలు పాటించాలని, ఎవరైనా సైబర్ క్రైం కు గురైనట్‌లైతే 1930 కి ఫోన్‌చేయాలన్నారు.

కరీంనగర్‌కు తరలిన బీజేపీ నాయకులు

గన్నేరువరం/తిమ్మాపూర్: కరీంనగర్‌లో హౌసింగ్‌బోర్డు కాలనీలో శుక్రవారం నిర్వహించిన కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగసభకు గన్నేరువరం, తిమ్మాపూర్ మండలాల నుంచి బీజేపీ నాయకులు తరలివెళ్లారు. తిమ్మాపూర్‌లోని జ్యోతిష్మతి కళాశాల నుంచి నాయకులు ర్యాలీగా వెళ్లారు. ర్యాలీని జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అరుణ్, తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ ప్రారంభించారు.

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు



మాట్లాడుతున్న పర్శరామ్‌రావు, నాయకులు

జమ్మికుంట: బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిందేమీ లేదని, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సోయి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాని పార్టీ జమ్మికుంట అధ్యక్షుడు వీరమనేని పర్శరామ్‌రావు ఎద్దేవా చేశారు. శుక్రవారం మండలంలోని విలాసాగర్‌లో విలేకర్లతో మాట్లాడారు. సోషల్ మీడియాలో నిలిచేందుకు నాటకాలు ఆడుతున్నారని ఇలాగే కొనసాగితే నియోజకవర్గం ప్రజలు ఉరికించి తరిమే రోజుల వస్తాయని, నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడిగె శ్రీకాంత్, బిజిగిరి శ్రీకాంత్, కల్లెపల్లి జంపయ్య, రావుల నందం, వీరగోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు. రూ. వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గొడవలు సృష్టిస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు అంబాల రాజు విమర్శించారు.

వేతనం మూరెడు.. చాకిరి బారెడు

- దయనీయంగా మారిన సెక్యూరిటీగార్డుల జీవనం
- మార్కెట్ కమిటీల్లో అన్ని విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన
- చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న వైనం
- ఏజెన్సీలను రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్
- రాష్ట్ర వ్యాప్తంగా 1,060 మంది విధులు



జమ్మికుంట మార్కెట్ కమిటీలో విధులు నిర్వహించే సెక్యూరిటీ గార్డులు

జమ్మికుంట: మార్కెట్ కమిటీల్లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వారి జీవనం దయనీయంగా మారింది. అవసరాలకు అనుగుణంగా అనేకరకాలుగా విధులు చేస్తున్నప్పటికీ కనీస వేతనం అందడం లేదని వాపోతున్నారు. నెలకు రూ.15,600 జీతం కాగా కమీషన్ పోగా రూ.13,600 అందుతున్నాయని, ఏజెన్సీలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని, నామమాత్రంగా జీతాలు చెల్లించడం, కనీస సౌకర్యాలు కల్పించడంలేదని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలను రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించినా సమస్య పరిష్కరించడం లేదని, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డులను 1994 నుంచి 2005 వరకు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. జీవో నంబంర్ 814 ద్వారా జీతాలు చెల్లించారు. ఆ తర్వాత 2006 నుంచి ఏజెన్సీల ద్వారా నియామకం జరుగుతోంది. ఏజెన్సీలు ఆన్‌లైన్‌లో జీతాలు చెల్లిస్తున్నా పీఎఫ్, ఈ ఎస్ఐ చెల్లించకుండా జాప్యం చేస్తున్నాయని, ఏజెన్సీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సె క్యూరిటీ గార్డులు మార్కెట్ కమిటీల్లో చెక్‌పోస్టు, మార్కెట్ ఫీజులు వసూలు, బడ్డింగ్(వేలం పాట), యార్డు క్లీనింగ్, నైట్‌డ్యూటీ, తక్ పట్టీల నమోదు, మిర్చి రైతుల ధాన్యం, పత్తి, అపరాలతోపాటు సరుకుల వివరాల నమోదు, రైతుబజార్, ఫ్రూట్ మార్కెట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 323 మార్కెట్ కమిటీల్లో 1,060 మంది విధులు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో ఏడు మార్కెట్ కమిటీల్లో సుమారు ముప్పై మంది వరకు పనిచేస్తున్నారు.

సెక్యూరిటీ గార్డుల సమస్యలు ..

- 10, 11వ పీఆర్‌సీ రావాల్సి ఉంది, వేతనం జీవో అమలుకావడం లేదు.
- ఏజెన్సీలు రద్దు చేసి నేరుగా వేతనాలు అందించాలి, హెచ్ఆర్ పాలసీ కల్పించాలి.
- ట్రాఫిక్‌శాఖలో పనిచేసే వారిలాగా పొల్యూషన్ అలవెన్స్ కింద రూ.3,000 అందించాలి .
- సెక్యూరిటీగార్డు చనిపోతే తక్షణ సాయం రూ.25,000, సాధారణమైతే రూ.2,00,000, ప్రమాదవశాత్తు జరిగితే రూ. 5,00,000, రిటైర్‌మెంట్ సమయంలో రూ.పది లక్షలతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డు

- రెగ్యులరైజ్‌తోపాటు సెక్యూరిటీగార్డు పేరును యార్డు అసిస్టెంట్‌గా మార్చాలి.

ప్రభుత్వ సొమ్ము ఏజెన్సీల జేబుల్లోకి..

ఏజెన్సీలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సర్వీస్ ఇవ్వకపోవడంతోపాటు ప్రభుత్వ ఆదాయనికి గండి కొడుతున్నాన్నాయి. పర్యవేక్షణ పేరుతో జీతాల్లో నుంచి కమీషన్‌రూపంలో ఒక్కో సెక్యూరిటీగార్డు నెల జీతం నుంచి రూ.రెండువేల వరకు దండుకుంటున్నారని, పీఎఫ్, ఈఎస్ఐ అయలు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఏజెన్సీలను రద్దు చేస్తే మార్కెట్ కమిటీలు నేరుగా వేతనం అందించే అవకాశం ఉంది.

ఉద్యోగ భద్రత కల్పించాలి



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో 22 ఏళ్లుగా పని చేస్తున్నాను. ప్రస్తుతం నెలకు రూ.15,600 జీతం వస్తుంది. రూ.రెండువేలు పర్యవేక్షణ పేరుతో దండుకుంటున్నారు. వచ్చే జీతంతో కుటుంబ పోషణ భారంగా మారింది. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతం పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలి.

– పిడుగు గట్టయ్య, సెక్యూరిటీగార్డు, వ్యవసాయ మార్కెట్, జమ్మికుంట

ఏజెన్సీలను రద్దు చేయాలి



రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలను రద్దు చేయాలి. మార్కెట్ కమిటీశాఖ ద్వారా సెక్యూరిటీగార్డులకు జీతాలు చెల్లించాలి. ఏజెన్సీలు పీఎఫ్, ఈఎస్ఐ నిధులు చెల్లించడం లేదు. 2018లో మార్కెట్ కమిటీలు నేరుగా పీఎఫ్, ఈఎస్ఐ నిధులు చెల్లించాలని మెమో జారీ కాగా సిద్దిపేట, బోయినపల్లి మార్కెట్ కమిటీల్లో మాత్రమే అమలవుతోంది.

– ఎస్.రాజు, మార్కెట్ కమిటీ సెక్యూరిటీగార్డు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సిద్దిపేట

రాజ్యాంగ పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న సంఘం నాయకులు

తిమ్మాపూర్: ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తిమ్మాపూర్ తహసీల్దార్, ఎంపీడీవో, సీఐ, ఎస్సైకి శుక్రవారం రాజ్యాంగ పుస్తకాలు పంపిణీ చేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి సతీష్, జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ సమక్షంలో జిల్లా సలహాదారు రెడ్డిగాని రాజు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పంపిణీ చేశామని సంఘం జాతీయ కోఆర్డినేటర్ వరుణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అల్వాల శంకర్, సముద్రాల లక్ష్మణ్, నగునూరి శ్రీనివాస్, చిరంజీవి, అల్వాల కుమార్, అల్వాల సంపత్, అనిల్, చంద్రమౌళి, నాగరాజు, కవ్వంపెల్లి సంపత్, రెడ్డి గాని మొగిలి, కె. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

డీటీఎఫ్ కార్యవర్గం



సార్ల సంపత్



చిటికెన వేణు

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మందారపు సదానందం, జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి సమక్షంలో ఇల్లందకుంట డీటీఎఫ్ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శిగా చిటికెన వేణు, ఉపాధ్యక్షురాలిగా టి.రమాదేవి, ఇతర కమిటీ సభ్యులు నియామకం కాగా ప్రమాణస్వీకారం చేయించామని నరహరి తెలిపారు. అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే మంజూరు చేయాలని, వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పెరటికోళ్ల పెంపకంతో ఆదాయం



కోడి పిల్లలను పంపిణీ చేస్తున్న పశువైద్యులు

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలో పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం, కోరుట్ల పశువైద్యశాల, భారత వ్యవసాయ పరిశోధనా మండలి సౌజన్యంతో షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక కింద పెరటికోళ్లు, దాణా, నీటి తొట్లను పశువైద్యులు పంపిణీ చేశారు. అసోసియేట్ ప్రొపెసర్ డా.రాంబాబు మాట్లాడుతూ... వివిధ రకాల దేశీయ కోడి పిల్లలను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. డీన్, డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెరటి కోళ్ల పెంపకాన్ని వ్యవసాయ అనుబంధంగా మార్చుకుంటే రైతులు అదనంగా ఆదాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యులు అనవింద్, సుష్మిత, వినోద్‌కుమార్, రాంబాబు, సిబ్బంది విశాల్ కుమార్, బలరాం, విజయలక్ష్మి, సంధ్య, కనకయ్య, పోచయ్య, అనిత, వెంకటయ్య, రాజయ్య, కొమురయ్య, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీలు



అనిల్‌కు నియామకపత్రం అందిస్తున్న మల్లేశం

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి, సుందరగిరి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. బొమ్మనపల్లి అధ్యక్షుడిగా కొంకట అనిల్, ఉపాధ్యక్షుడిగా కొంకట శంకర్, తాళ్ల మల్లయ్య, ప్రధానకార్యదర్శిగా మొలుగూరి దామోదర్, సహాయకార్యదర్శిగా కొంకట విజయ్‌కుమార్, కోశాధికారిగా కొంకట రవి, 14 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు బాబు తెలిపారు. సుందరగిరి అధ్యక్షుడిగా ఎనగందుల సంపత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా వంతడ్పుల వెంకటస్వామి, కార్యదర్శిగా ఎనగందుల రాజు, సహాయకార్యదర్శిగా వంతడ్పుల శ్రీనివాస్, కోశాధికారిగా ఎనగందుల ప్రశాంత్, గౌరవాధ్యక్షుడిగా మాజీ ఎంపీపీ తాడూరి కిష్టయ్య మరో ఎని మిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ మల్లేశం, రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

చెరువు నీటి సమస్య పరిష్కారం

చొప్పదండి : మండలంలోని రాగంపేట, దేశాయిపేట, చిట్యాలపల్లి గ్రామాల మధ్య చెరువు నీటి సమస్యపై అధికారులు శుక్రవారం మూడు గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. మోటార్లతో చెరువు నీటిని ఎగువభాగానికి పంపింగ్ చేస్తుండటంతో రైతుల మధ్య వివాదం ఏర్పడింది. మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రస్తుత పంట సాగు అనంతరం తిరిగి రెవెళ్లి చెరువు నీటిని వ్యవసాయం కోసం వాడితే విద్యుత్ మోటార్లు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ప్రభుత్వ నిబంధనల మేరకు తొలగించుటకు మూడు గ్రామాల రైతుల సమక్షంలో తీర్మానం చేశారు. ప్రస్తుతం చెరువు నీటిని దేశాయిపేట గ్రామస్తులు వాడుకుంటున్నారు. సమావేశంలో సీఐ ప్రకాశ్‌గౌడ్, ఎస్ ఐ అనూష, గిర్దావర్ మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో చొప్పదండి యూనిట్ క్యాలెండర్‌ను చొప్పదండి అధ్యక్షుడు కామ సతీష్, కార్యదర్శి గిరిధర్‌రావు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీధర్, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ముఖ్య అతిథిలుగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం కోసం సకల జనుల సమ్మె సహాయ నిరాకరణ పెన్డౌన్, మిలియన్ మార్చ్ కార్యక్రమాలు చేసి తెలంగాణ సాధించుకుందామన్నారు. కానీ తెలంగాణ వచ్చాక ఉద్యోగుల బతుకులు బజారున పడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, తిరుపతి, కేంద్ర సంఘం నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరికి చెందిన జీల మల్లయ్య, గొట్టిపర్తి సహదేవ్ శుక్రవారం బైక్‌పై హుస్నాబాద్ వెళ్లేందుకు ఆర్అండ్‌బీ రోడ్డుపైకి వస్తుండగా హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వైపు వేగంగా వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా గ్రామస్తులు 108లో కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, డ్రగ్స్ అనర్థాలపై ప్రచారం

శంకరపట్నం: సోషల్‌మీడియాలో వచ్చే బెట్టింగ్ యాడ్స్‌ను నమ్మొద్దని కేశవపట్నం ఎస్సై రవి వినూత్నరీతిలో ప్రచారం చేస్తున్నారు. బెట్టింగ్ సరదా కాదు... మీ కుంబానికి వ్యథ, సరదాగా మొదలయ్యే బెట్టింగ్ ఖరీదు ఒక కుటుంబం, ఈజీ మనీ కోసం జీవితాన్ని పాడు చేసుకోవద్దు, బెట్టింగ్ ఊబిలో దిగి జీవితాన్ని బలి చేసుకోవద్దు, డ్రగ్స్‌తో మీ జీవితానికి ఎండ్‌కార్డ్...మాదక ద్రవ్యాలు .జీవితాన్ని చిదిమేస్తాయి, సరదాగా మొదలై.. వ్యసనంగా మారుతాయి. మిమ్మల్నే కాదు.. మీకుటుంబాన్ని రోడ్డున పడేస్తాయి. డ్రగ్స్ వ్యసనాన్ని జయించండి.. జీవితంలో విజేతలవ్వండని అంటూ వాట్సాప్ గ్రూపుల్లో ఎస్సై పోస్టులు పెడుతూ యువత, ప్రజలను ఆలోచింపజేస్తున్నారు.

వృద్ధుడి మృతిపై కేసు

గన్నేరువరం: మండలంలోని గన్నేరువరం గ్రామ శివారు మారెల్లకుంటకు చెందిన ఏలేటి జలపతిరెడ్డి(65) మృతిపై భార్య ఇందుజలపతిరెడ్డి ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్సై తాండ్ర నరేశ్ తెలిపారు. ఖాసీంపేటలో నివాసం ఉంటున్న జలపతిరెడ్డి ఈ నెల 22న గ్రామ శివారులో రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాలు కాగా కరీంనగర్‌లోనిఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని, భార్య, పిల్లలు, ముంబై నుంచి స్వగ్రామానికి చేరుకుని ఫిర్యాదు చేశారని తెలిపారు.

కేసు కొట్టివేత

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నియామక కేసును శుక్రవారం హైకోర్టు కొట్టేసింది. టీపీసీసీ ఎస్సీ డిపార్టుమెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్, అడ్వకేట్ రాజు, పుల్లూరి స్వప్నసదానందం తెలిపిన వివరాలు... రిజర్వేషన్‌లో భాగంగా స్వప్నను చైర్ పర్సన్‌గా నియమించాలని ఉత్తర్వులు జారీ కాగా స్వప్న ఎస్సీ కాదు బీసీ అని హైకోర్టులో కేసు వేశారు. కులం ధ్రువీకరించాలని కోర్టు కలెక్టర్‌ను ఆదేశించింది. కలెక్టర్, రెవెన్యూ, ఇతర డిపార్ట్‌మెంట్ అధికారులు ఆధారాలు సేకరించి హైకోర్టుకు సమర్పించారు. మాదిగలకు పదవులు వస్తే జీర్ణించుకలేక కొందరు కోర్టులో తప్పుడు కేసు వేశారని అన్నారు.



హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధి గణేశ్‌నగర్‌లో నిర్మించిన ఓపెన్‌జిమ్ జనావాసానికి దూరంగా నిర్మించడంతో నిరూపయోగంగా మారింది. ఫలితంగా జిమ్ పరికరాలు తుప్పు పడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు దగ్గరలో ఉండేలా నిర్మించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సమ్మయ్య,హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్, సెల్ నంబర్: 7032651516

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

క్వింటాల్ పత్తి రూ.7,200

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర గరిష్ఠంగా రూ.7,200 పలికింది. శుక్రవారం మార్కెట్‌కు 23 వాహనాల్లో 264 క్వింటాళ్ల పత్తిని రైతులు అమ్మకానికి తెచ్చారు. మోడల్ ధర రూ.7,100, కనిష్ఠ ధర రూ.6,800కు ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. శని, ఆదివారాలు మార్కెట్‌కు సాధారణ సెలవు ఉంటుందని, సోమవారం క్రయ విక్రయాలు యథావిధిగా జరుగుతాయని కార్యదర్శులు మల్లేశం, రాజా పేర్కొన్నారు.

శుక్రవారం సభలు

గంగాధర: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని గంగాధర ఐసీడీఎస్ సీడీపీవో కస్తూరి సూచించారు. నాగిరెడ్డిపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు.

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్, ముత్తారం అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహించారు. ప్రీస్కూల్ ప్రాముఖ్యత, శీతల పానియాలతో కలిగే అనర్థాలను సూపర్‌వైజర్లు అరుణ, పద్మ వివరించారు.

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత మాట్లాడారు. మహిళలు, గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, ఆరోగ్యలక్ష్మీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

చిగురుమామిడి: బాల్యవివాహాలతో భవిష్యత్‌లో సమస్యలు వచ్చే అవకాశం ఉందని కరీంనగర్ రూరల్ ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ, జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు, తల్లులు, దంపతులతో ఆటలు ఆడించి మొక్కలు నాటించారు. బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



కంటి వైద్య నిపుణులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామడుగు: మండలంలోని వెదిరలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ చావడి వద్ద ఏర్పాటు చేసి శిబిరంలో వంద మందికి పరీక్షలు చేసి 60 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి వైద్యశాలకు తరలించామని రాజరాజేశ్వరీ కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు రాల్లబండి శశికళ తెలిపారు. రాజరాజేశ్వరీ, శాతావాహన, మానేరు, మంకమ్మతోట కరీంనగర్ లయన్స్ క్లబ్‌లతో పాటు గ్రామానికి చెందిన శ్రీ వినాయకరెడ్డి సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.లయన్స్ క్లబ్ ప్రతినిధులు సరళ, శంకర్‌ప్రసాద్‌రెడ్డి, శశికళ, గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, సుధీర్‌రావు, రాంమోహన్‌రావు, సత్యానారాయణరావు, వినాయకరెడ్డి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాజశేఖర్ గౌడ్, మారుతి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

తుమ్మనపల్లి గ్రామంలో...

హుజూరాబాద్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో దిలీప్ బిల్డ్‌కాన్ కంపెనీ ఉద్యోగులు, సిబ్బందికి శుక్రవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ నాగరాజు వివిధ పరీక్షలు చేశారు. శిబిరంలో ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని మనోజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

జమ్మికుంట: ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన జన్నవరం నర్సయ్యకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమార్, జిల్లా కార్యదర్శి పాంద్రాల కనక రాజేశం, బీరం మల్లేశం, మల్క కోటేశ్వరరావు, కండే కుమారస్వామి, గన్నవరం నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. విజేతలకు ఆదివారం జరిగే గణతంత్ర దినోత్సవాల్లో బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు.

భరతమాతకు పూజ

చొప్పదండి: పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో భరతమాతకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు వడ్లూరి సుధాకర్, ఇప్పలపల్లి సాంబయ్య, దండె రాజయ్య, సిరిపురం గంగారం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



రామడుగు: మండల కేంద్రంలోని గడికోటలో నిర్వహించిన ఆర్పీఎల్ సీజన్-4 క్రికెట్ టోర్నీ శుక్రవారం ముగిసింది. విజేతలకు నిర్వాహకులు నగదుతో పాటు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పూరెల్ల శేఖర్, తోట కృష్ణ, పులి అంజనేయులుగౌడ్, ముంజల ప్రవీణ్, నాగి శేఖర్, నెరెల్ల మల్లేశం, తిరుపతి, చందు, మహేష్, మనోజ్ కుమార్, ఫిరోజ్, ఆనందరెడ్డి పాల్గొన్నారు.